# జోరుగా నామినేషన్లు

- **నామినేషన్ వేసిన డోర్నకల్, మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థులు రెడ్యానాయక్, శంకర్‌నాయక్**
- **మంత్రి సత్యవతితో కలిసి రిటర్నింగ్ అధికారులకు పత్రాల అందజేత**
- **ఇప్పటివరకు జిల్లాలో 11 నామినేషన్లు**

మహబూబాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ అభ్యర్థులు బుధవారం నామినేషన్లు దాఖలు చేశారు. మహబూబాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రంగన్న, శంకర్‌నాయక్ కూతురు తేజస్వినితో కలిసి నామినేషన్ వేశారు. మహబూబాబాద్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి అలివేలుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి శంకర్‌నాయక్ మద్దతు పలికారు. నామినేషన్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఆయన తన పాత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. డోర్నకల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ మంత్రి సత్యవతిరాథోడ్, మహబూబాబాద్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి, రామసహాయం రంగారెడ్డితో కలిసి నామినేషన్ వేశారు. మరిపెడలోని తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి నర్సింహారావుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి సభాప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పెద్దఎత్తున యువత, మహిళలు పాల్గొన్నారు. ర్యాలీలో మంత్రి సత్యవతిరాథోడ్, ఎం పీ, జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు పాల్గొన్నారు. నామినేషన్‌కు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలకు ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంపై గులాబీజెండా ఎగరడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడమే అందరి కర్తవ్యమని వక్తలు సభలో మాట్లాడారు.


మరిపెడలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ

### జిల్లాలో 11 నామినేషన్లు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 8 : జిల్లాలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నది. ఇప్పటి వరకు మహబూబాబాద్ అసెంబ్లీ స్థానానికి 5, డోర్నకల్ స్థానానికి 6 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. కాగా, బుధవారం మహబూబాబాద్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నుంచి డాక్టర్ మురళీనాయక్, బీజేపీ నుంచి జాటోత్ జమున, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి బట్టు బిన్నమ్మ నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా డోర్నకల్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ నుంచి డీఎస్ రెడ్యానాయక్, బీజేపీ నుంచి భూక్యా సంగీత, స్వతంత్ర అభ్యర్థులుగా వాంకుడోత్ రవి కుమార్, భూక్యా గోపీకృష్ణ, అజ్మీరా రత్న నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి శశాంక తెలిపారు.


కొరిపెల్లికి చెందిన కాంగ్రెస్‌యువ నాయకులతో మంత్రి దయాకర్‌రావు

## బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ యువ నాయకులు

పెద్దవంగర, నవంబర్ 8 : బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు రోజురోజుకూ మద్దతు పెరుగుతున్నది. బుధవారం కొరిపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనాయకులు గంట్లకుంటలో.., పోచంపల్లి గ్రామానికి చెందిన 50మంది యువ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో కాంగ్రెస్, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, జ్ఞానేశ్వరాచారి, వెంకన్న ఉన్నారు.

## అంతిమ విజయం ప్రజలదే..

- **డోర్నకల్‌లో స్థానికులు, స్థానికేతరులకు సమరం**
- **సమన్వయంతో పనిచేద్దాం.. మెజార్టీ సాధిద్దాం: ఎమ్మెల్యే రెడ్యానాయక్**

మరిపెడ, అక్టోబర్ 8 : డోర్నకల్ నియోజకవర్గంలో స్థానికులు, స్థానికేతరులకు సమరం జరుగుతున్నదని, అంతిమ విజయం మాత్రం నియోజకవర్గ ప్రజలదేనని బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో నూకల నరేశ్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ఓటు హక్కు ఉందో, లేదో తెలియని వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ ప్రజలను నమ్మని కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలో విజ్ఞులైన ఓటర్లు ఆలోచించాలన్నారు. 40 ఏళ్ల తన రాజకీయ జీవితంలో సర్పంచ్, సమితి అధ్యక్షుడు, ఆరుసార్లు ఎమ్మెల్యే, ఒకసారి క్యాబినేట్ మంత్రిగా పనిచేశానని, ఎప్పుడు కూడా తాను నియోజకవర్గాన్ని వీడలేదని, చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి మచ్చతండాలోనే సాధారణ జీవితం గడుపుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను నిష్పక్షపాతంగా పని చేసిన విషయాన్ని అన్ని పార్టీలు గుర్తించాయన్నారు. రాజకీయాలకతీతంగా, అవినీతి రహితంగా పని చేసిన తనకు చివరి అవకాశం ఇవ్వాలని ప్రజలను వేడుకుంటున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో అత్యధికంగా గిరిజన ప్రాబల్యం కలిగిన డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి తండాకు తారురోడ్లు, మెరుగైన సదుపాయల కల్పించానన్నారు. మరిపెడ పట్టణ కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చి పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తున్నట్లు చెప్పారు. డోర్నకల్ వర్సెస్ సూర్యాపేటకు జరగుతున్న సమరంలో ఓటర్లే న్యాయ నిర్ణేతలని అన్నారు. గత ఎన్నికల ముందు జరిగిన పరిణామాలను రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సైతం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానికేతరులకు అవకాశం ఇస్తే డోర్నకల్ నియోజకవర్గం నుంచి ప్రజలు సూర్యాపేటకు అప్ అండ్ డౌన్ చేయాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గంలో జరిగిన ప్రగతిపై బీఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో ప్రజలకు వివరించాలన్నారు. సీఎం కేసీఆర్ ముమ్మాటిక అధికారంలోకి వచ్చి ఇంటింటికీ సన్నబియ్యం, రూ.400కే వంట గ్యాస్, రూ.16 వేల రైతుబంధు, రూ.3వేల సౌభాగ్యలక్ష్మి, ఆసరా రూ.5016లు, దివ్యాంగులకు రూ.6016లు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రామసహాయం రంగారెడ్డి, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర, డీసీసీబీ డైరెక్టర్ యాదగిరిరెడ్డి, మండల అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ గుగులోత్ అరుణారాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్రనాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరాకుమారి, సర్పంచ్ నూకల అభినవ్ రెడ్డి, నాయకులు పానుగోతు రాంలాల్, కుడితి మహేందర్‌రెడ్డి, వాంకుడోతు వీరన్న పాల్గొన్నారు.


మరిపెడలో నూకల నరేశ్‌రెడ్డితో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్


ధనలక్ష్మికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

## ములుగులో కాంగ్రెస్‌కు బిగ్ షాక్

- **బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి**
- **సీతక్క నామినేషన్ రోజే పార్టీకి గుడ్‌బై**
- **కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ పోచంపల్లి**

మంగపేట, నవంబర్ 8 : ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి బుధవారం బీఆర్ఎస్‌లో చేరింది. కాంగ్రెస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క నామినేషన్ దాఖలు చేసిన రోజే ఆ పార్టీకి ధనలక్ష్మి గుడ్‌బై చెప్పడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది రోజులుగా కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకత్వానికి కంటిమీద కునుకు లేకుండా పోయింది. ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు, రాష్ట్ర రోడ్లు, భవనాల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ సమక్షంలో ఆమె పార్టీలో చేరగా, ములుగు ఎన్నికల ఇన్‌చార్జి పోచంపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. బీజేపీ మతం పేరుతో ప్రజల్లో విభేదాలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. అన్ని వర్గాల సంక్షేమ పాలన సీఎం కేసీఆర్‌కే సాధ్యమన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఅర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనుల్లో భాగ స్వామ్యం కావాలని బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఇప్పటివరకు సీతక్క చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ నాగా రమేశ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు వలీబాబా, సీనియర్ నాయకుడు కాకులమర్రి ప్రదీప్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
★I, **PASTA EDUKONDALU, S/o. PASTAM CHINNA VENKAIAH,** R/o. H.No. 17-2-284/3, Koya Wada, Karimabad, Warangal, T.S.,- 506002, India. have Changed my Surname to **PASTAM EDUKONDALU** and solemnly declare.
NTW-00

**CHANGE OF NAME**
★I, **PASTA PULLAMMA, W/o. PASTAM EDUKONDALU,** R/o. H.No. 17-2-284/3, Koya Wada, Karimabad, Warangal, T.S.,- 506002, India. have Changed my Surname to **PASTAM PULLAMMA** and solemnly declare.
NTW-00

**CHANGE OF NAME**
I, JIBY THOMAS S/O THOMAS KANDATHINKARA JOSEPH, RESIDING AT HOUSE NO: 16-33, KARUNAPURAM, VIDYANIKETAN JR COLLEGE, PEDDAPENDYALA, WARANGAL, TELANGANA, PIN-506151, PH: 83318 24528. HEREBY CHANGE MY NAME FROM JIBY KANDATHINKARA TO **JIBY THOMAS** FOR ALL FUTURE PURPOSES PASSPORT NUMBER: J8572421

**CHANGE OF NAME**
I, **LINGAMPALLY SUREKHA** W/o **LINGAMPALLY SURESH** R/o H.No. 1-4-382/6, Asra Colony, Nirmal, Adilabad. T.S. 504106, India. Have Changed my Surname to **BIDARKOTA SUREKHA** W/o **LINGAMPELLY SURESH** and solemnly declare.

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**
★**దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA** పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**WANTED**
jobs Apply Now!
★HP ఆద్యా పెట్రోల్ పంపులో (కరీమాబాద్ మేన్ రోడ్) నందు వర్కర్స్ (Male) కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. (24 Hours) సెల్: 9676452999.
NTW-000

★ **రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల** సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565